

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13 డిసెంబర్ 2024 | 13 పేజీలు


### కనికరించని ప్రభుత్వం... మూడు రోజులుగా
## సమ్మె బాటలో సమగ్ర శిక్షా ఉద్యోగులు

- మా డిమాండ్లు నెరవేరే వరకు ఆపమంటున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు
- ముఖ్యమంత్రి ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి
- రాష్ట్రమంతటా నిలిచిపోయిన సేవలు
- మండల విద్యాశాఖ కార్యాలయంనకు తాళాలు




**సూర్య బోయినపల్లి.**
తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖలోని వివిధ హెూదాల్లో పని చేస్తున్న సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు, సిబ్బంది సమ్మె బాట పట్టారు. క్షేత్రస్థాయిలో క్రియాశీలకమైన ఈ ఉద్యోగులు సమ్మెకు దిగడంతో జిల్లా వ్యాప్తంగా సేవలు నిలిచిపోయాయి.మరో వైపు ప్రభుత్వం బడి బయటి పిల్లల గుర్తించడానికి తేదిలను ఖరారు చేసింది. వీరే ప్రధాన భూమిక (మిగతా 2లో)

SAMAGRA SHIKSHA

### హాస్టళ్లలో నూతన డైట్ మెనూ ప్రారంభానికి
## ఏర్పాట్లు చేయాలి

- నాణ్యమైన ఆహారం, శుభ్రమైన తాగు నీరు అందించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
ప్రభుత్వం 40 శాతం మేర డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్లో కొత్త డైట్ మెనూ అమలు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం వసతి గృహాల ప్రత్యేక అధికారులు, వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వసతి గృహాల్లోని విద్యార్థులందరికీ ఒకే రకమైన ఆహార మెనూను ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని అన్నారు.ఈనెల 14న జిల్లాలోని (మిగతా 2లో)



### షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం
## వ్యక్తి సజీవ దహనం

**సూర్య మల్యాల..**
షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి వ్యక్తి సజీవ దహనమయ్యారు. ఈ ఘటన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గాతం తిరుపతి 37 సంవత్సరాలు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. తాను ఒంటరిగా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో దాదాపు రాత్రి 12 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇంట్లో (మిగతా 2లో)



### గ్రామాల్లో పోలీస్ అధికారుల
## పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తాం

- జూలపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

**సూర్య జూలపల్లి**
జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ గురువారం పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డులు పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి (మిగతా 2లో)



### ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవాంతరాలకు
## తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలిన

**సూర్య మెట్‌పల్లి**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన(మిగతా 2లో)

## కేసీఆర్ బొమ్మ మారలే...

- ఫోటోల పై స్టిక్కర్లు అంటించిన సబ్ రిజిస్ట్రేషన్ అధికారులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**
ఏడాది గడిచిన కెసిఆర్, కేటీఆర్ బొమ్మలు ఫ్లెక్సీల పై మారలే అనే సూర్య కథనానికి స్పందన (మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్



# కనికరించని ప్రభుత్వం...మూడు రోజులుగా సమ్మె బాటలో సమగ్ర శిక్షా ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

పోషించాల్సి ఉంటుంది.
ఈ క్రమంలో సర్వే వివరాలు ఏలా సాధ్యం అనే దానిపై ఆసక్తి నెలకోంది. మరో వైపు మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్నారు. వారి వంట బిల్లులు జీతల బిల్లులు అన్ని నిలిచిపోయాయి. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తే గాని వారు విధులలో చెరమని భీష్మించుకొని కుర్చున్నారు. మరో వైపు జిల్లా విద్యా శాఖాధికారికి, మండల విద్యాశాఖాధి కారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యయులకు , ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు నమస్కారాలలు మేము సమగ్ర శిక్షా ఉద్యోగులం గత 15, 20 సంవత్సరాల నుండి విద్యాశాఖలో భాగంగా మీతో పనిచేస్తున్నాం కానీ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ తీవ్రమైన వివక్షకు గురి అవుతున్నాం ఈ యొక్క బానిస సంకెళ్లు తెంచుకోవడానికి సమ్మేనే మార్గంగా ఎన్నుకున్నం కానీ క్షేత్రస్థాయిలో మాయొక్క లోటు తెలిస్తేనే ప్రభుత్వం మాయొక్క న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించడానికి చర్చలకు పిలుస్తుంది.కావున తక్కువ వేతనాలు ఉద్యోగ భద్రత లేక తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నం కావున మాయొక్క ఆవేదనను మీరు అర్థం చేసుకొని మేము రెగ్యులర్ గా చేసే పనులు ఎవరు కూడా



చేయకుండా మాయొక్క ఉద్యమానికి పరోక్షంగా సహకరించగలరు .అంతేగాక మాయొక్క అంధకారం లో వున్న బతుకుల్లో వెలుగులు నింపడానికి మీ వంతు సహకారం అందించగలరని మనవిసమగ్ర శిక్షా ఉద్యోగులు అని వారికి విజ్ఞప్తులను కూడా చేస్తున్నరు. ఇకనైన ప్రభుత్వ అధికారులు మా డిమాండ్లను నెరవేర్చే దిశగా అడుగులు వేయాలని సమగ్ర శిక్షలో పనిచేయుచున్న ఉద్యోగులందరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నారు.

### జిల్లాలో 426 మంది సమ్మెలోకి

జిల్లాలో సమగ్ర శిక్షలో వివిధ విభాగల్లో 426 మంది పని చేస్తున్నారు. డి.ఈ.వో. కార్యాల యంలో ఎ.పి.వో. టెక్నికల్ పర్సన్, సిస్టమ్ అనాలిసిస్ట్ , అటెండర్లు, మండల స్థాయిలో సి.సి.వో.లు , ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్, మెస్సెంజర్, కాంప్లేక్లు స్థాయిలో సి.ఆర్.పి.లు, పార్టు టైం ఇన్ స్ట్రక్టర్ లు , భవిత సెంటర్లలో ఇంక్లూజివ్ ఎడ్యూకేషన్ టీచర్లు , కే.జి.బి.వి,లలో ప్రత్యేకాధికారి సి.ఆర్.టిలు, ఎ.ఎన్.ఎం. అకౌంటెంట్ వంట పారిశుద్య తదితర సిబ్బంది అలాగే యూ.ఆర్.ఎస్. లో ఎస్.వో, భోదన సిబ్బంది మొదలగు వారు మొత్తం 426 మంది ఉద్యోగులు ఒప్పంద పద్దతిలో విధులు నిర్వహించుచున్నారు.

### ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

గత సంవత్సరం లో తమ డిమాండ్లను నెరవేర్చాలని 23 రోజుల పాటు నిరవధిక సమ్మె చేయగా టి.పి.సి.సి. అద్యక్ష హెూదాలో ఉన్న రెవంత్ రెడ్డి గారు మా ప్రభుత్వం వచ్చకా మీ సమస్యలు పరిష్కరిస్తానని అందరికి ఖచ్చింతగా న్యాయం చేస్తానని మీ సమస్యలు చాయ్ తాగే లోపల పరిష్కరించి మీ కు సముచితమైన జీతాలు ఇప్పించి తీరుతామని మీ డిమాండ్లు అన్ని నెరవేరుస్తామని చెప్పారు. కాని గెలిచి సంవత్సరం పూర్తి అయిన నిన్నటి వరకు సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కూడా జరుపుకున్నారు. కాని మాకు ఇచ్చిన మాట మాత్రం మరిచిపోయారు. ఇకనైన ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి మాపై కనికరించి మా డిమాండ్లను నెరవేర్చాని అప్పటి దాకా మా సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

### రేవంత్ అన్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించుకుంటున్నారు. వెంటనే ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి. అప్పటి వరకు ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. జీవిత భీమా కింద 20 లక్షలు, ఆరోగ్య భీమా కింద 10 లక్షలు కల్పించాలి. ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కింద 25 లక్షలు అందించాలి.

**- శ్రీపతి చంద్రమౌళి, జిల్లా సి.సి.వో.ల నాయకులు సమగ్ర శిక్షా ఉద్యోగి.**

### డిమాండ్స్ నెరవేర్చాలి



ధరలకు అనుకూలంగా పెరిగిన నిత్యావసరాలను దృష్టి లో ఉంచుకొని పే స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించి మా న్యాయ పరమైన డిమాండ్స్ వెంటనే నెరవేర్చాలి.

**- తిరుపతి, సి.ఆర్.పి. సమగ్ర శిక్ష ఉద్యోగి**

### సమ్మె మరింత ఉధృతం చేస్తాం



గత 15, 20 సంవత్సరాలుగా వివిధ హెూదాలలో విధులు నిర్వహిస్తున్న మాకు చాలి చాలని వేతనాలు అందిస్తున్నారు. కుటుంబ పోషణ ఇబ్బంది కరంగా ఉంది. వెంటనే పే స్కేల్ ఇచ్చి మాకు న్యాయం చేయాలి. లేని యెడల సమ్మె మరిత ఉధృతం చేస్తాం

**- ఎస్. రజిత ఏం. ఐ.ఎస్. కో ఆర్డినేటర్ సమగ్ర శిక్షా ఉద్యోగి**

# హాస్టళ్లలో నూతన డైట్ మెనూ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



110 సంక్షేమ హాస్టల్లలో నూతన డైట్ విధానాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలని వెల్ఫేర్ అధికారులకు సూచించారు. ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని హాస్టల్లలో శుభ్రమైన నీటితో వంట చేయాలని, పారిశుధ్యం నిర్వహణ సరిగ్గా ఉండాలని అన్నారు. నూతన మెనూ విధానాన్ని హాస్టల్లో ప్రదర్శించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నాణ్యమైన సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేయాలని అన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, సోలార్ వాటర్ హీటర్లను మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు హాస్టల్లను తప్పనిసరిగా సందర్శించాలని, విద్యార్థుల హాజరును పరిశీలించాలని అన్నారు. హాస్టల్లలో మరమ్మతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వసతి గృహాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారుల పాల్గొన్నారు.

# షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో కట్ట కింది పొలం కౌలుకిస్తే అనే షార్ట్ ఫిలిం షూటింగ్ ను బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు. దూలం థియేటర్ యూట్యూబ్ ఛానల్ లో దూలం తిరుపతి గౌడ్ నిర్మాణ సారధ్యంలో డైరెక్టర్ రాము రామ్మోహన్ ఈ షార్ట్ ఫిలింను తెరకెక్కిస్తున్నారు.ఇట్టి లఘు చిత్రం షూటింగ్లో యాక్టర్స్ దూలం తిరుపతి గౌడ్, శ్రీ కోడి శ్రీనివాస్, పురుషోత్తం, జగదీష్ హరీష్ ,కెమెరామెన్ సంతోష్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డి పేటలో అధికారుల పరిశీలన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో గురువారం ఎస్.ఆర్ .ఎస్.పి అధికారులు సందర్శించి భూములను పరిశీలిం చారు. గ్రామంలో ఎస్.ఆర్ .ఎస్.పి శివారులోని కొంత స్థలం ముస్లింల అంత్యక్రియల కోసం ఇప్పించాలని అధికా రులకు దరఖాస్తు చేయగా గురువారం వారు ఆ స్థలాన్ని పరిశీలించారు.

# రాజన్నను దర్శించుకున్న సినీ నటి కల్పలత

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని గురువారం పుష్ప-2 సినిమా నటి గార్లపాటి కల్పలత దర్శించుకుని, ప్రత్యేకపూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు నటి కల్పలతకు లడ్డు ప్రసాదం అందజేసి, ఆశీర్వదించారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం వ్యక్తి సజీవ దహనం

(మొదటి పేజీ తరువాయి)

చిక్కుకొని వ్యక్తి సజీవ దహనం అయ్యాడు మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పి వేసి మృతదేహాన్ని తీశారు ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు మృతదేహాన్ని పోస్టుమారం కి జగిత్యాలకు ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు మృతుడి భార్య కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుంది ఇద్దరు కుమారులు ఉన్నారు మృతుడి తల్లి గాతం దేవమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తులు చేపడుతున్నట్టు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో, ఎర్దడి గ్రామంతో పాటు మెట్పల్లి మండలం వెంపేట్, గ్రామంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజపాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తామని తెలిపారు.ఎర్దండి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారుల యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెంట్ ను ప్లాటును స్వయంగా పరిశీలిం చి.దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు.కలెక్టర్ వెంట, హౌసింగ్ ఇఇ, రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు ఉన్నారు.

# గ్రామాల్లో పోలీస్ అధికారుల పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తాం.

(మొదటి పేజీ తరువాయి)

బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బందితో మాట్లాడి వారు చేసే విధులు,ఏదైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల,కుటుంబ సభ్యుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరాలు ఎస్ఐ నరేష్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు లేకపోవడం, నేరాలు కూడా గతం లో కంటే తగ్గడం సంతోషకర విషయం అన్నారు.రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధి కారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని అదేవిదంగా ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని,స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అక్రమ రవాణపై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ నరేష్ ఉన్నారు.

# కేసీఆర్ బొమ్మ మారలే...

(మొదటి పేజీ తరువాయి)

లభించింది .పెద్దపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో టి యాప్ పోలియో ద్వారా రుసుము చెల్లించి సబ్ రిజిస్టార్ మరియు జిల్లా రిజిస్టర్ కార్యాలయము నందు పొందు సేవల వివరాల ఫ్లెక్సీల కేసీఆర్, కేటీఆర్ బొమ్మలపై స్టిక్కర్ లు వేసి కవర్ చేశారు. ఇప్పటి కైన సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి ఫోటోలు ముద్రించి నూతన ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారా... లేదా ఆ బొమ్మల పై స్టిక్కర్ లు అలాగే ఉంచి పని ముగిస్తారా వేచి చూడాల్సిందే.

# గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య**
**- పరీక్షల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ**
**- మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ 2 పరీక్ష నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య అధికారులను ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరిండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు గురువారం శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 15,16 తేదీలలో ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 7163 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు.

**- జిల్లాలో 26 కేంద్రాలు**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో 26 పరీక్షా కేంద్రాలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 26, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 26 చీఫ్ సూపర్ ఇండెంట్స్ 26 మందిని పరీక్షల నిర్వహణ కోసం నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, సెస్ అధికారులు కరెంట్ సరఫరాలో లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

**- ఒక రోజు ముందే చూసుకోవాలి**

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపర్డెంట్లు, ఆర్సీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వాడల నివాస స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలి

**- మున్సిపల్ తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




సిరిసిల్ల ప్రాంతంలోని బివై నగర్, సుందరయ్యనగర్, పద్మనగర్, ఇందిరా నగర్, రాజీవ్ నగర్ కార్మిక వాడల్లో ప్రభుత్వం ఇచ్చిన నివేషన స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసుకునే హక్కు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని అమృత్లాల్ శుక్ల కార్మిక భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిరుపేదలకు నివేశన స్థలాల పట్టాలు ఇచ్చారని అందులో పేదలు కార్మికులు నివాసం ఉంటున్నారని వెల్లడించారు. అయితే ఈ ప్రాంత వాసులకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు లేకపోవడంతో బ్యాంకు నుండి వ్యాపారానికి, గృహ నిర్మాణానికి లోనులు తీసుకోవడానికి వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత ప్రభుత్వానికి అనేక దఫాలుగా కార్మికవాడల ప్రజలు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని విన్నవించడం జరిగిందని, మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో కూడా అన్ని రాజకీయ పార్టీలు కార్మిక వాడల నివేషణ స్థలాల పట్టాలకు రిజిస్ట్రేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను గుర్తించి ఈ సమస్యను పట్టించుకోని రిజి స్ట్రేషన్ హక్కులు కల్పించి లోన్ వచ్చే విధంగా జీవో తీసుకురావాలని ఆయన కోరారు. లేనిపక్షంలో అందర్నీ ఐక్యం చేసి మరోసారి ప్రజా పోరా టం నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎగబట్టి ఎల్లారెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, సిపిఎం నాయకులు నక్క దేవా దాస్, ఉడుత రవి, కోలా శ్రీనివాస్, సందు పట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో సేవా సమితి 15వ వార్షికోత్సవ సందర్భంగా అయ్యప్ప సామూహిక మహా పడిపూజ కార్యక్రమాన్ని గురువారం రోజున అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడెం గుట్ట గురు స్వామి చక్రవర్తుల పురుషోత్తమాచారి పూజలు నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మొదట అయ్యప్ప మాలదారులు గణపతికి అంగపూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి స్వామివారికి పదునెట్టాంబడి పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు, స్థానిక నవత ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు చేసిన అయ్యప్ప నృత్య ప్రదర్శనాలు అందరిని ఆకట్టు అయ్యప్ప భక్తులు చేసిన భజన కార్యక్రమాలు భజన సంకీర్తనాలతో గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తాసి ల్దార్ శ్రీనివాస్ నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు గురుస్వామి మేడిశెట్టి రాజు గురు స్వాములు దేవుడు మల్లేశం, షిరిడి మల్లేశం, లింగాల రాజయ్య, రాజు రి రవీందర్, లింగాల లింగయ్య, అయ్యప్ప సేవా సమితి భక్తులు అయ్యప్ప మాలధారులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వల్లంపట్ల పాఠశాలకు సిసి కెమెరాలు ఏర్పాటు

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని వల్లం పట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో తాజా మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెం కట నర్సింహా రెడ్డి తన సొంత 20 వేల ఖర్చు పాఠశాల ఆవరణ ప్రాం గణంలో సీసీ కెమెరాలు గురు వారం ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తాజా మాజీ సర్పంచ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి నరసిం హారెడ్డి, ప్రధానోపాధ్యాయులు దూస గోవర్ధన్, ఉపాధ్యాయులు, కటకం శ్రీనివాస్, పాల్గొన్నారు.



## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**- టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి డిమాండ్‌లి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాష్ట్ర వ్యాప్తంగా 23 ఏండ్లుగా సర్వ శిక్షలో విధులు నిర్వహిస్తున్న వివిధ రకాల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్వ శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సర్వ శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ, శ్రమ దోపిడికి గురి అవుతున్న వీరికి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, సర్వ శిక్షలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రతా కల్పించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న జిల్లా టిపిటిఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్, ఆర్టీఐ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వంగల కర్ణ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది వంగల కర్ణని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్స్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్‌కి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్‌కు వంగల కర్ణ ధన్యవాదాలు తెలిపారు. లీగల్ సెల్ సేవలు ప్రత కార్యకర్తకి అందేలా, గత ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తలపైన నమోదు అయ్యిన తప్పుడు కేసులు విచారణలో, కార్యకర్తలకి ఎటువంటి న్యాయ సహాయం చేయడంలో లీగల్ సెల్ ప్రముఖ పాత్ర వహిస్తుందని, కావున ప్రతి కార్యకర్త లీగల్ సెల్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.

## సీఎం కప్‌లో ప్రథమ స్థానంలో విలాసాగర్ హై స్కూల్ విద్యార్థులు

**సూర్య బోయినపల్లి**



సీఎం కప్‌లో వివిధ క్రీడల్లో బోయిన్‌పల్లి మండలం విలాసాగర్ హై స్కూల్ విద్యార్థులు ప్రధాన స్థానంలో రాణించి ఆకట్టుకున్నారు. ఈనెల 10,11 తేదీలలో మండలంలోని నరసింగపూర్ హైస్కూల్ ఆవరణలో జరిగిన సీఎం కప్పు పోటీలలో కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో బాలికలు ప్రథమ స్థానంలో నిలువగా, ఖోఖో క్రీడల్లో ద్వితీయ స్థానంలో బాలురు నిలిచారు. అథ్లెటిక్స్ విభాగంలో 100, 200 మీటర్లలో ప్రథమ స్థానంలో ఈ పాఠశాల విద్యార్థులు రాణించారు. ఈనెల 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయి సీఎం కప్పు పోటీలలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోలగం శ్రీనివాస్, పిడి పంతం ప్రభాకర్‌లు తెలిపారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులను గురువారం పాఠశాల బృందం ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు.

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్తినిలకు వైద్య పరీక్షలు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు బోయినపల్లి వైద్యాధికారి కార్తీక్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 13 డిసెంబర్ 2024



# ఎల్లమ్మ ఆలయాన్ని ఎండోమెంట్‌లో కలపొద్దు

## - వెల్లుల్ల గ్రామస్తుల ర్యాలీ, ధర్నా

**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని ఎండోమెంట్‌లో కలపడాన్ని నిరసిస్తూ వెల్లుల్ల గ్రామస్తులు ఆందోళన తెలిపారు. గురువారం దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఎండోమెంట్ లో కలిపిన జీవో వెంటనే వెనక్కి తీసుకోవాలని గో బ్యాక్ ఎండోమెంట్, జై ఎల్లమ్మ జై జై ఎల్లమ్మ, వద్దురా నాయన ఎండోమెంట్ పాలన, శుద్ధిగా ఉన్నది చెత్తగా చేయొద్దు అంటూ, నినాదాలు చేస్తూ రోడ్డు పై బైఠాయించారు.ధర్నా స్థలానికి చేరుకున్న సీఐ నిరంజన్ రెడ్డి గ్రామస్తులను ధర్నా విరమించాలని కోరారు.




ఎండోమెంట్ జీవో వెనక్కి తీసుకునే వరకు ధర్నా విరమించేది లేదని చెప్పడంతో (డీఏఓ) డివిజనల్ అడ్మినిస్ట్ ఆఫీసర్ వసంత అక్కడికి చేరుకొని మీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు సీఐ నిరంజన్ రెడ్డి, డీఏఓ వసంత లకు వినతి పత్రం అందజేసి ధర్నా విరమించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి దేవాలయం పై వచ్చిన ఆదాయంతోనే ఆలయాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందిన ఎల్లమ్మ దేవాలయాన్ని నేడు ఓ ముగ్గురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండోమెంట్ లో కలపడం పై మండిపడ్డారు. అధికారులు స్వాధీన పరుచుకోవడంతో గ్రామంలోని కొంతమంది ఉపాధి కోల్పోతారని వెంటనే ఆలయాన్ని ఎండోమెంట్ నుండి తొలగించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుమారు గంట పాటు ధర్నా జరుగగా కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

# వయోధికులకు మరిన్ని సేవలు

## - దివ్యాంగులు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకురాలు శైలజ

**సూర్య జగిత్యాల**



రాష్ట్రంలో గడచిన పదేళ్లలో వయోధికుల సంఖ్య అరకోటికి చేరుకుందని రాష్ట్ర దివ్యంగుల, వయోధికుల సంక్షేమ శాఖ సంచాలకురాలు బి శైలజ అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తొమ్మిదో ఆవిర్భావ దినోత్సవం, 2025 డైరీ ఆవిష్కరణ వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శైలజ మాట్లాడుతూ కేరళకు వెళ్లి అక్కడ అమలవుతున్న హెల్ప్ లైన్ సేవలను అధ్యయనం చేసి,రాష్ట్రంలోను ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు మాట్లాడుతూ వయోధికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.పురుష వయోధికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి సౌకర్యం, ప్రత్యేక వయోధికుల సంక్షేమ శాఖ ఏర్పాటు, వయోధికులకు ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు, వయోధికులకు ప్రత్యేక హెల్ప్ లైన్ నిర్వహన, అన్ని నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో, వయోధికుల డే కేర్ సెంటర్ల ఏర్పాటు,హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లో సీనియర్ సిటిజెన్ల భవనాల నిర్మాణంకు స్థలాలు, నిర్మాణాలకు నిధులు కేటాయించాలని ప్రభుత్వంను కోరారు. హైకోర్టుమాజీ న్యాయమూర్తి చంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి గురువారం వయోధికులకు ఉచిత న్యాయ సలహా సేవలు అందిస్తామన్నారు.మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఓ.యూ.విశ్రాంత ఆచార్యులు మానస చెన్నప్ప,అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నర్సయ్య,రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,రాజయ్య,చిలుక గంగారాం, అల్లూరి బాపు రెడ్డి, 33 జిల్లాల, డివిజన్ల, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

## - సిపిఐ జాతీయ నేతచాడ వెంకటరెడ్డి

**సూర్య-కోరుట్ల**



ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే ది కమ్యూనిస్టులేనని సమ సమాజ స్థాపన నిర్మాణానికి మార్క్సిజమే దిక్సూచి అని, సిపిఐ ది నూరేళ్ల చరిత్ర కలిగిన పార్టీ అని సిపిఐ జాతి యనేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కోరుట్ల పట్టణంలో సిపిఐ జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం గురువారం ఎన్నం రాధా గారి అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఐ జెండాను ఎగురవేసి అమరులైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క బాల మల్లేష్ ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భావించిన సిపిఐ భారతదేశం స్వాతంత్ర పోరాటంలో పాల్గొనిందని సిపిఐ నేతల పైన ఎన్నో కుట్రల కేసులు పెట్టిన చిత్రాహితలకు గురిచేసిన ఎందరినో జైల్లో పెట్టిన స్వతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేసిన పోరాట చరిత్రభారత కమ్యూనిస్టు పార్టీ దే అని అన్నారు.ఈనెల 26న సిపిఐ శత జయంతి ఉత్సవాలు జరపాలని పార్టీ కార్యకర్త తమ పార్టీ సభ్యత్వం పునరుద్ధించాలని నూతన సభ్యత్వం చేర్పించాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో విఫలం అయినారని అన్నారు,ప్రధానంగా రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని రైతు భరోసా చెల్లించాలని నూతనంగా రేషన్ కార్డులు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు కట్టాలని పెన్షన్ పెంపు మాటను నిలబెట్టుకోవాలని కౌలు రైతులనువ్యవసాయ కూలీలను ఆదుకోవాలని తదితర డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల చేత ఉద్యమాలు చేపట్టాలని అలాగే రానున్న స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో పార్టీ శ్రేణులు పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, చెన్న విశ్వనాథం, ఏఐటీయుసీ జిల్లా నేతలు సుతారి రాములు,ఎండి ముక్రం,మన గూరి హనుమంతు, కొక్కుల శాంత, భూమేశ్వర్, ఎద్దండి భూమయ్య,ఎండి ఉస్మాన్, దేవదాస్, కిరణ్, రాంబాబు, వెన్న మహేష్,సమీర్, దశరథం,భూమా రెడ్డి, అనంతరాజం, సాంబార్ మహేష్, రాజన్న పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం

**సూర్య కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు సాయం అందిస్తూ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు.కోరుట్ల పట్టణానికి చెందిన పందిరి కృష్ణ కుమార్తె మేఘన వివాహానికి గురువారం ఆర్థిక సాయం అం దించారు. వివాహ ఏర్పాట్లలో ఏమాత్రం లోటు లేకుండా ఘనంగా ఆడ పడుచు పెళ్లి జరిపించేందుకు తన వంతు సాయాన్ని అందించారు.2022లో కూడా పందిరి కృష్ణ ప్రథమ కుమార్తె భవాని వివాహానికి కూడా నూతన వస్త్రాలు,మంగళ సూత్రం, మట్టెలు,వంట సామాగ్రి అందించారు. కోరుట్ల మండలం అయిలాపూర్, చిన్నమెట్ పల్లి గ్రామాలకు చెందిన వివాహాలకు ఆర్థిక సాయం అందించారు.ఇలాగే మెట్ పల్లి అరాపేట గ్రామానికి చెందిన అనాథ అమ్మాయి,అబ్బాయి వివాహానికి మంగళ సూత్రాలు, మట్టెలు, నూతన వస్త్రాలు, పేదింటి ఆడపడుచు పెళ్లి అంగరంగ వైభవంగా జరిపించేందుకు ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ తమకు తోచినంత సాయం చేసి పెళ్లి సామాగ్రితోపాటు పుస్తె,మట్టెలు,నూతన వస్త్రాలు అందించారు.పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా నిలిచి గురువారం పుస్తే,మట్టెలు,నూతన వస్త్రాలు, దాదాపుగా 25వేల విలువైన సామాగ్రి పందిరి మేఘన తండ్రి కృష్ణకు అందించారు. పేదింటి యువతుల పెళ్ళిళ్ళ కోసం ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ను పలువురు ప్రముఖులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్,ప్రముఖ వ్యాపారవేత్తలు పోతని ఆదిమల్లయ్య, సిరిపురం గణేష్, కుంట తిరుమల్, కల్లూర్, ఝాన్సీ రోడ్ గంగపుత్ర సంఘాల అధ్యక్షులు పెద్దబోయిని పందరి, దేశవేణి మోహన్, పల్లికొండ అంజయ్య, పల్లికొండ రవి, పందిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**సూర్య మల్లాపూర్**



మండలంలోని చిట్టాపూర్, సాతరం, వేంపల్లి, సిరిపూర్ గ్రామాల ఎరువుల దుకాణాలను కోరుట్ల ఏడిఏ దండ రమేష్, మండల వ్యవసాయ అధికారి లావణ్యలు గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని డీలర్స్ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని సూచించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని అందుబాటులో వుంచనున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుడు మృతి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చేని నగేష్ (61) గురువారం ఉదయం మృతి చెందారు. చేని నగేష్ మలి దశ తెలంగాణ ఉద్యమ జేఏసీలో క్రియాశీల పాత్ర పోషించారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ కు చెందిన చేని నగేష్ రేషన్ డీలర్‌గా కొనసాగుతున్నారు. గతంలో తెలుగుదేశం పట్టణ కార్యవర్గంలో పలు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పూసల సంఘానికి గౌరవ అధ్యక్షునిగా కొనసాగుతుండగా, ఆ సంఘం రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. నగేష్ స్థానికంగా సుపరిచితుడు కావడంతో ఆయన ఆకస్మిక మృతి పట్ల పట్టణానికి చెందిన రాజకీయ ప్రముఖులు, మేధావులు, విద్యావంతులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం వెలిబుచ్చారు.

# అంబేద్కర్ సంఘానికి నిధులు మంజూరు

**సూర్య కోరుట్ల రూరల్**



యూసుఫ్ నగర్ మాదిగ అంబేద్కర్ సంఘానికి ఎస్ టి ఎఫ్. నిధుల నుండి మంజూరైన ప్రొసీడింగ్ కాపీని, 1,50,000 ఐమాక్స్ లైట్ గ్రామ స్మశాన చీకటి ఉన్నందున కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్, జువ్వాడి నర్సింగరావు, దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, విషయం చెప్పగానే నర్సింగ్ రావు నిధులు మంజూరు చేయడానికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు. ముక్కెర లింబాద్ యాదవ్, సురేష్ గౌడ్, ధనంజయ్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల నరసయ్య, మాదిగ అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గుంటి పెరుమాండ్లు కళ్యాణం

**సూర్య-కోరుట్ల**



పట్టణానికి సమీపంలోని చెరువు కట్ట క్రింద వెలసిన అతి పురాతన గుంటి పెరుమాండ్లు దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు చింత సునీల్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా స్వామి కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం పుణ్యాహ వాచానం గణపతి, గౌరీ పూజ,మూల విరాట్టుకు ఫల పంచామృత అభిషేకాదులు అనంతరం ఉత్సవ మూర్థులకు కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమంలో చింత సురేష్ అర్చకులు ఫణింద్ర శర్మ, అరుణ్ శర్మ, పితాంబర్ స్వామి, ప్రసాద్ స్వామి, బాలాజీ రావు, శంకర్, శ్రీధర్, మహేష్ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ధర్మార స్వామి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అర్చకులు మాధవాచారి రవి వారి బృందం కళ్యాణాన్ని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.నాయకులు నర్సింగరావు, సుజిత్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 13 డిసెంబర్ 2024



# అదాని వ్యవహారంపై మోదీ సమాధానం చెప్పాలి

- పేదల పక్షాన పోరాటాలు చేసేది సిపిఐ పార్టీ
- సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ప్రధాని నరేంద్ర మోడీ అదాని వ్యవహారంపై దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో గురువారం రోజున సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానంద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అదానిపై అమెరికా చేసిన ఆరోపణలకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని, ఈ విషయమై కనీసం పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబడిన, బిజెపి ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలంబిస్తుందని, ఈ మొత్తం వ్యవహారంపై పార్లమెంట్లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. అదానికి, బిజెపి ప్రభుత్వానికి మధ్య ఉన్న ఒప్పందాలను ప్రధాని మోదీ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని ప్రకటించారని, ఇప్పటివరకు కూడా ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు వచ్చేటట్లు కార్యాచరణ రూపొందించి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. ఈనెల 26 నుండి రాష్ట్రంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో, ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, కర్షకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమిష్టిగా పోరాడి ప్రభుత్వం మెడలు వంచైన తమ హక్కులు సాధించుకోవాలని సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ అనేక ఉద్యమా లకు నిలయంగా సిపిఐ పార్టీ ముందుంటుందని, ప్రభుత్వాలు మారిన బడుగు బలహీన వర్గాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో, ప్రతి గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోశిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, రామగుండం నగర కార్య దర్శి కే కనక రాజ్, కౌన్సిల్ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, ఓదెమ్మ, పెద్దపల్లి పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయకుమార్, మండలాల కార్య దర్శులు, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మనస్ కుమార్, సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతం, విద్యార్థి సంఘం నాయకులు 80 మంది శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

**-ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో లక్ష్య సాధనకు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆర్జీ–2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. సంస్థ సిఅండ్ఎండి నేనావత్ బలరాం ఆదేశాల నుసారం ఈ నెల 10వ తేదీ నుండి 14 వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియ జేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాగంగా వకీల్ పల్లి గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశములో 2024-25 వ సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, 2025-26 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ -యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి, తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులకు ఉద్యోగుల యొక్క విలువైన సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకుని సంస్థ అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుకుంటూ సంస్థను ముందుకు తీసుకు రావాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సూచించారు. ఉత్తమంగా పని చేసిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, ఫైనాన్స్ అధికారి తిరుపతి రెడ్డి, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, గని మేనేజర్ రవి కిరణ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, గని రక్షణ అధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్ మరియు వకీల్ పల్లి గని ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వరి నారుమడులకు యాజమాన్య సూచనలు

**సూర్య- పెద్దపెల్లి రూరల్**



గత కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా వరి నారుమడులు ఎర్రబడడం కారణంగా రైతుల్లో ఆందోళన నెలకొంది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సస్య రక్షణ శాస్త్రవేత్త డా.వై వెంకన్న, మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్లు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని వరినారుమడులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు వరి నారుమడులలో చలి తీవ్రతతో పాటు వివిధ పోషక లోపాలను శాస్త్రవేత్తలు గుర్తించారు, దీనికి సంబంధించిన నివారణ చర్యలను రైతులకు సూచిం చారు. వరి నారు మడులకు సాయంత్రం వేళల్లో నీరు తీసివేసి ఉదయం పూట నీరు పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి మరియు పాలి ఫీడ్ ఐదు గ్రాములు లీటర్ నీటికి మరియు కార్బన్ డిజిమ్ ఒక గ్రామ్ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే రాత్రి వేళల్లో నారుమడులను ప్లాస్టిక్ కవర్ తో కప్పి ఉంచాలి ఇలా చేసినట్లయితే నారుమాడులను రక్షించుకోవచ్చు. నాటు పెట్టే దశకు చేరిన నారు మడులలో మోగిపురుగు నివారణ కొరకు కార్బో ఫ్యూరా న్ 3జి గుళికలు సెంటు నారుమడికి 250 గ్రాముల చొప్పున వేసుకొని వారం రోజుల తర్వాత నాటు పెట్టుకున్నట్లయితే రక్షణ గా వుంటుందని, ఇంకా ఎటువంటి సమస్యలు రైతులకు ఉన్నట్లయితే కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందంను సంప్రదించగలరని తెలిపారు.

## రైల్వే శాఖ మంత్రికి ఎంపీ వినతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను గురువారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కలిసి పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల, రామగుండం రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, వందే భారత్ ట్రైన్ మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఆపేలా చూడాలని కోరినట్లు తెలిపారు. సమస్యలపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రత్యేక నిధుల విడుదల ద్వారా మెరుగైన రవాణా సేవలు అందుబాటులోకి రావడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడుతుందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు.

## నేడు శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయ 11వ వార్షికోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయ పదకొండవ వార్షికోత్సవం ను శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ పదకొండవ వార్షికోత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవి శ్రీ రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం, శ్రీదేవి భూదేవి శ్రీ రంగ నాయక స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి కల్యాణ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**- పెద్దపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



యువత క్రీడల్లో రాణించాలని పెద్దపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సీఎం కప్ బాలూరుల వాలీబాల్ పోటీలను గురువారం ఎంపిడిఓ తిలకించారు. మండలంలోని పెద్దకల్వల టీమ్ ప్రథమ స్థానంలో నిలవగా బ్రాహ్మణపల్లి వాలీబాల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి ప్రతిభ చాటారు. వేజతలకు ఎంపిడిఓ చేతుల మీదుగా మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో పిఈటిలు డాక్టర్ వేల్పుల సురేందర్, శ్రీధర్, వెంకటేష్, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు మూల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై సమావేశం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాపై గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామ్మోహన చారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో పోలింగ్ స్టేషన్ లపై పార్టీల ప్రతినిధులతో వారి అభ్యంతరాలు స్వీకరించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు ఆడెపు రాజు, గొడుగు రాజ కొమురయ్య, చిలువేరు సంపత్, రాణవేన క్రాంతి, పులి రాంరెడ్డి, మాదసు రామచంద్రం, చిదురాల రవి, చిలువెరు రాజేశం, సూపరిండెంట్ జి.శ్రీధర్, సీనియర్ సహాయకులు రంగు రవి, టైపిస్ట్ లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీవీల్స్ తో " చింద్రం " అవుతున్న తారు రోడ్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్డు నుండి బేగంపేట మధ్య తారు రోడ్డు పై గురువారం కేజీవీల్స్‌తో ట్రాక్టర్ వెళ్ళుతున్న దృశ్యం "సూర్య" కెమెరాకు చిక్కింది. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రోడ్డులపై కేజీవీల్స్ నడిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన రెండు రోజులకే ఈ దృశ్యం కానవచ్చింది.

# 6 అబద్ధాలు.. 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

## - రామగుండంలో ఏడాది పాలన వైఫల్యాల పై ఛార్జిషీట్
## - జెన్‌కో ఆధ్వర్యంలోనే పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి
## - బిజెపి నియోజకవర్గ బాధ్యులు కందుల సంధ్యారాణి

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ రాష్ట్రంలో 6 అబద్దాలు.. 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, రామగుండం నియోజకవర్గంలో సైతం ఏడాది కాలం వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ బాధ్యురాలు కందుల సంధ్యారాణి తెలిపారు. ఈ మేరకు గురువారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 24x7 దగా చేసి ఏడాది పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ పడిందో వివరించారు. మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం ఏమైందని ప్రశ్నించారు. ఏడాది కాలంలో ప్రతి నెల రూ.2500 సాయం కింద ప్రతి మహిళకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.30 వేల రూపాయలు బాకీ ఉందని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల చదువుకు రూ.5,00,000/- విలువైన కార్డు ఇచ్చి, వారి ఉన్నత చదువులకు భరోసా కల్పిస్తామని నమ్మబలికి, యువతకు రూ.4,000 భృతి కూడా ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలు గురించి మాట మాత్రమైనా మాట్లాడని కాంగ్రెస్ నేతల దుష్పరిపాలనను ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద బంగారం ఇస్తామని ఆడబిడ్డలను మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తొమ్మిది రకాల నిత్యావసర సరుకుల పంపిణీ ఏమైంది అని ప్రశ్నించారు. వెనుకబడిన విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, తెలంగాణ అమరవీరుల తల్లిదండ్రులకు రూ.25 వేల పింఛన్ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం (ఆర్.ఎఫ్.సి.ఎల్) లో ఉద్యోగ నియామకాల్లో జరిగిన భారీ కుంభకోణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు దళారుల నుండి డబ్బులు ఇప్పిస్తామని, ఈ కుంభకోణానికి సూత్రధారులైన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. రామగుండం బి-థర్మల్ స్టేషన్ మూత పడేందుకు సిద్ధంగా ఉందని, కొత్త ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన ఎప్పుడు జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని, సింగరేణి భాగస్వామ్యం లేకుండా జెన్‌కో ద్వారానే పవర్ ప్లాంట్ నిర్మించాలని, అప్పుడే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయనే విషయాన్ని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గమనించాలని కోరారు. రామ గుండం నియోజకవర్గానికి సంబంధించి 43 అంశాలతో కూడిన వైఫల్యాల ఛార్జిషీట్ ను సంధ్యారాణి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహ రిస్తున్నారని, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శాంతి యుత నిరసన ర్యాలీ ని గోదావరిఖని పట్టణ పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై సదరు అధికారిపై కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో శాంతియుత నిరసనలకు ఎటువంటి అభ్యంతరాలు ఉండవని, కావాలని బిజెపి చేసే కార్యక్రమాలను అడ్డుకోవడం విషయంలో పోలీసుల తీరు మారకపోతే పోలీసు కార్యాలయాలు ముట్టడిస్తామని సంధ్యారాణి హెచ్చరించారు. ప్రజలకు అండగా బిజెపి పార్టీ ఉంటుందని, ప్రజ సమస్యలపై నిరంతరం తాము పోరాడడం జరుగుతుందని, ప్రజలు తమకు అండగా నిలవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బిజెపి సీని యర్ నాయకులు మేరుగు హనుమంతు గౌడ్, పిడుగు కృష్ణ, రమేష్, మిట్టపల్లి సతీష్, బాణాల స్వామి, ఈదునూరి చిరంజీవి, నరసయ్య, జక్కుల నరహరి, శ్యామ్, ప్రవీణ్, ఎం.రాకేష్, మచ్చ విశ్వాస్, పద్మ పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

**- ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్**

**సూర్య మంథని**



ఏసుక్రీస్తు జన్మ పవిత్రమైనదని ఐఎంఐ ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో మంథని ఫీల్డ్ పాస్టర్ల సహవాస కూడిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవని అన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకులు కట్చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐసి కోశాధికారి వల్లూరి ప్రభాకర్, ఫీల్డ్ పెద్దలు మార్కు, ఆదాము, పాస్టర్లు మహేష్, శామ్యూల్, రాజేష్, కోటేష్, చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ధర్మారం మండల చైర్మన్‌గా మామిడిశెట్టి శ్రీనివాస్

**సూర్య ధర్మారం**



పెద్దపెల్లి జిల్లా, స్థానిక ధర్మారం మండల కేంద్రానికి చెందిన మామిడి శెట్టి శ్రీనివాస్ ను సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ధర్మారం మండల చైర్మన్ గా నియమిస్తున్నట్లు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జా సారస్వత పరిషత్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సందర్భంగా అతనిని గౌర విస్తూ సంస్థ మండల ప్రతినిధి చైర్మన్ గా నియామక పత్రం అందించారు. ప్రస్తుతం శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ గెస్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ, మిగిత సమయంలో క్లబ్ సభ్యుల ద్వారా సామాజి క సేవ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈమధ్య యువత మత్తు పదా ర్థాలకు బానిస కాకుండా, చెడు మార్గంలో వెళ్లకుండా యువతి, యువ కులు, దివ్యాంగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా జాబ్ మేళాను నిర్వహించి యువతను ప్రోత్స హించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ కు, సహకారం అందించిన పలు జిల్లాల మండలాల చైర్మన్‌లకు, పెద్దలకు, ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి లో నూతన వెల్ఫేర్ ఆఫీసర్లు వీరే

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో వివిధ డివిజన్‌లలో నూతన వెల్ఫేర్ ఆఫీసర్లను నియమిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. భూపాలపల్లి డివిజన్ లో కెటికె ఓసీపీ-3 ప్రాజెక్టు కు వేల్పుల కిషోర్ ను, కెటికె-6 ఇంక్లైన్ కు దీప పొద్దార్‌ను, మణుగూరు డివిజన్ పికె ఓసీపీ-4 కు సహణి చంద్ర కిరణ్‌ను, ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ కు షైక్ అజీజ్ ను, మందమర్రి డివిజన్ ఎస్కె మైన్‌కు ఏర్పుల రవి కుమార్ ను, శ్రీరాంపూర్ డివిజన్ ఐకెఓసీ కి తంగెళ్లపల్లి రామాచారిను, మణుగూరు డివిజన్ ఏంఎసీకి చిన్నపువ్వుల సాయి శ్వేత ను, కొండాపురం మైన్ కు కంది అరుణ్ తేజను, శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ ఆర్ పి 3 అండ్ 3ఏ ఇంక్లైన్‌కు గుగులోతు వెంకన్నను, కొత్తగూడెం డివిజన్ పివికె-5 ఇంక్లైన్‌కి షేక్ షకీల్‌ను, జెవిఆర్ ఓసీకి దార కావ్యను, శ్రీరాంపూర్ డివిజన్ ఆర్కె-5 ఇంక్లైన్ కి కొయ్యడ ఉదయ్ కుమార్‌ను, బెల్లంపల్లి డివిజన్ కైరిగూడ ఓసీకి ముజ్జిగ రజని కుమార్‌ను నియమిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

### ఆటల పోటీలు, దీపాలంకరణ పోటీలను విజయవంతం చేయాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు మరియు దీపాలంకరణ పోటీలు నిర్వహించనున్నట్లు డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్ గారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 14వ తేదీన మహిళలకు మరియు పిల్లలకు ఉ.9.00 గం.లకు సిఇఆర్ క్లబ్ నందు ఆటల పోటీలు, మహిళా ఉద్యోగులకు జీఎం ఆఫీస్ నందు సా. 4.00 గం.లకు ఆటల పోటీలు, 16వ తేదీన సోమవారం రోజున లేడీస్ క్లబ్ మహిళలకు మరియు పిల్లలకు ఉ.9.00 గంటలకు ఎన్సీఓఏ క్లబ్ నందు ఆటల పోటీలు, 20వ తేదిన మహిళలకు సాయంత్రం 5.00 గం.లకు డా.ఏపిజె అబ్దుల్ కలామ్ స్టేడియం నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

**సూర్య మంథని**



దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథనిలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలు సులభంగా మోక్షం పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధిపర్చుటకు అవతరించిన అవతారమే దత్తాత్రేయ అవతారమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టిపిసిసి ఎలక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాటలు చెప్పే నాయకుడు కాదు, అభివృద్ధి చేసి చూపెట్టే నాయకుడు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హృదయపూర్వక శుభాకాంక్షలు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గెలిచిన తర్వాత మొట్టమొదటిసారి 18వ డివిజన్ లోని అల్లూరు గ్రామం లో మర్రి చెట్టు కింద ప్రజల సమక్షంలో డివిజన్ అభివృద్ధి పనుల కొరకు ఇచ్చిన హామీలను ఒక సంవత్సర కాలంలో పూర్తి చేస్తున్న ఎమ్మెల్యే 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి సమస్యలు తెలపడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి అల్లూరు ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి శ్రీపాద కాలనీ వద్ద ప్రజల సౌకర్యార్థం కొరకు బస్సు షెల్టర్ నిర్మాణం పూర్తి అల్లూరు చెరువు వ్యవసాయ రైతాంగానికి కరెంటు పోల్స్ మోటార్ ద్వారా నీరు అందించడం జరిగింది డివిజన్లో సిసి రోడ్లకు డ్రైనేజీల ఏర్పాటుకు ఎమ్మెల్యే నిధుల నుండి దాదాపు 50 లక్షలు మంజూరు చేశారు అదేవిధంగా అల్లూరులో ఐదు లక్షల రూపాయలతో స్మశాన వాటిక దోబీఘాట్ చెరువు కట్ట పై గ్రావెల్ రోడ్ నిర్మాణం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి నిధులు మంజూరు జరిగి పనులు కూడా జరుగుతున్నాయి డివిజన్ అభివృద్ధికి తోడ్పడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, RG-2 GM అధికారులకు 18వ డివిజన్ గ్రామ ప్రజలు 18వ డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, పూజారి రాకేష్, మేకల అజయ్, కోమ ఓదెలు, ఉప్పునోతుల సిద్దార్థ్, కోరండ్ల రాజు, రాజు కుమార్, అక్షయ్, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు హామీలు ఇచ్చిన మిగిలిన పనులని కూడా త్వరలోనే పూర్తి చేస్తారని తెలిపారు.

## ఎన్ డి ఆర్ ఎఫ్ తో అవగాహన సదస్సు

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల అనుసారం గురువారం రోజు మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు లైన్ గడ్డలో జాతీయ విపత్తుల పై నేషనల్ డిసస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్ డి ఆర్ ఎఫ్) వారు కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు మరియు పాము కాటు, తేలు కుట్టడం లాంటి ప్రమాదాలు జరిగినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్సల ఎలా చేయాలో లైన్ గడ్డ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీపతి బానయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆర్డీవో కె. సురేష్, ఎమ్మార్వో రాజయ్య, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్, స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య, వి కె రవి పాల్గొన్నారు.

## చిట్కూరి శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణానికి చెందిన సామాజిక సేవకులు, రైతు సంఘం నాయకులు చిట్కూరి శ్రీనివాస్ నాన్న చిట్కూరి రాజమల్లు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే నా శ్రేయస్సు జువ్వాడి

**2 సూర్య కోరుట్ల రూరల్**

సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రజా పాలన కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ కొరకు భూమి పూజ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల మండలానికి సంబంధించి 88 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ లనుఅందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ధర్మారం గ్రామ కాంగ్రెస్ కుటుంబము మరియు గ్రామస్తుల వినతి మేరకు ధర్మారం గ్రామానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో అంగన్వాడీ కేంద్రం కొరకు నూతన భవనం మంజూరు అయిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు,



గ్రామానికి పద్మశాలి కమ్యూనిటీ హాలు కొరకు 2 లక్షలు,హైమాస్ట్ లైట్ కొరకు ఒకటిన్నర లక్షల రూపాయలు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మారంలో ఏర్పాటు చేసిన సభలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడ ుతూ కోరుట్ల మండలానికి సంబంధించి పలు గ్రామాల అభివృద్ధి పనులకు సంబంధించి 88 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు..గృహలక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి, పల్లపు రాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ నసీర్,మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్లా నరేష్, కోరుట్ల మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్,మరి పెల్లి జనార్ధన్,ఆర్మూర్ గంగాధర్, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,ఆవు నూరి కాశిరెడ్డి, సాగర్, రసూల్,మహేష్,తొట్ల మహేష్, పల్లపు అశోక్,అదీబ్,పొట్ట ఉపేందర్, సందరగిరి శివ, బింగి సారం శివప్రసాద్,వేల్పుల రణధీర్, రాజశేఖర్,చంద్రమౌళి, గంగాధర్, బక్కన్న, సాగర్,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాముడు అందరివాడు.. రాజకీయాలు చేయొద్దు

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ - ఎస్సారెస్పీ కోదండ రామాలయం అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం..**

**సూర్య మెట్‌పల్లి:-**



కోదండ రాముడు అందరివాడు అని రాముని దేవాలయంపై రాజకీయాలు చేయొద్దని ఎంతో చరిత్ర కలిగిన శ్రీ కోదండ రాముని ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని తనతోపాటు అభివృద్ధికి సహకరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ఎస్సారెస్పీ కోదండ రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేశారు ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా పురోహితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని నూతన కమిటీతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే కోదండ రామాలయనికి అధ్యక్షుడిగా వ్యవహరించడం జరుగుతుందని. ఆ సంస్కృతిని కాదని కొందరు కొత్తగా కమిటీలను ప్రకటిస్తున్నారని . ఆనవాయితీని పక్కన పెట్టి కొత్త రాజకీయాలకు తెర లేపుతున్నారని అలాంటి పద్ధతులను మానుకోవాలని. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఆలయం అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు పాల్పడకుండా నిస్వార్థంగా సమిష్టిగా అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. శ్రీ రాముడు అందరి వాడని ఒకే కులం కు ఒకే వర్గానికి చెందిన వాడు కాదని స్వార్థ రాజకీయాల కోసం శ్రీ రాముడిని, దేవాలయాన్ని వాడుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, ఆర్మూర్ పోచ̆య్య, సాంబారి ప్రభాకర్,మాడిశెట్టి ప్రభాకర్, ఒజ్జల బుచ్చిరెడ్డి, బంగారుకాళ్ల కిషోర్, అంగడి పురుషోత్తం, ఉజగిరి శ్రీనివాస్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, ఆకుల ప్రవీణ్, పర్మి నర్సయ్య, దగ్గుల నర్సయ్య, మగ్గిడి వెంకట నరసయ్య, పూదరి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

**సూర్య మెట్‌పల్లి:-**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో కోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మెట్ పల్లి పట్టణంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, కోర్టు సమీపంలోని మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, రెండు కబ్రాస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 4 లక్షలు చొప్పున ప్రభు త్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. శాంతి నగర్ లోని బుడిగజంగం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, ఆర్డీవో కార్యాలయం సమీపంలో టీచర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, పట్టణంలోని ఏడో వార్డు పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, మోచి సంఘం, సిక్కుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు రూ. 2 లక్షలు చొప్పున, మాల సంఘం, మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, రేగుంట కెనాల్ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 2 లక్షలు, పట్టణంలోని దుబ్బవాడలో రెండు డ్రైనేజీ నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, ఆరపేటలోని ముదిరాజ్ కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, ఆరపే టలోని శివాలయం వద్ద కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 3 లక్షలు, జిల్లా పరిషత్ హై స్కూల్లో బాత్రూం నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలి పారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసిన జిల్లా



ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతు న్నామని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మరింత అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ యామ రాజయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు, ముఖీం బత్తుల భరత్, షేక్ మహ్మద్ పొన్నాల ఎల్లేష్, నాయిని సురేష్, ఆడేపు రమణ, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య ఇబ్రహీంపట్నం**



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంత రాలకు తావు లేకుండా పకడ్బ ందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.ం ాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం రోజున ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఎర్దడి గ్రామంలో పాటు మెట్ పెల్లి మండల వెంపేట్, గ్రామంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచిం చారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుం బాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారు.ఎర్దాడి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి.కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు.కలెక్టర్ వెంట, హౌసింగ్ ఇఇ, రాజేశ్వర్, తహసి ల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ఐజేయూ ఉపాధ్యక్షులుగా శైలేందర్ రెడ్డి నియామకం

**- హర్షం వ్యక్తం చేసిన ఎండపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు**

**సూర్య ఎండపల్లి**



కరీంనగర్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయూ ఉపాధ్యక్షులుగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామానికి చెందిన ఏలేటి శైలేందర్ రెడ్డిని యూనియన్ ఎన్నికలలో గెలుపొందారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయులు ఎండపల్లి మండల వాసులు శైలేందర్ రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాత్రికేయ రంగంలో విశేష కృషిచేసి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా సాక్షి ఫోటోగ్రాఫర్ గా శైలేందర్ రెడ్డి సేవలు అందిస్తున్నారు. శైలేందర్ రెడ్డి నియమకం పట్ల ఎండపల్లి మండలం ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో పాత్రికేయులు బొడ్డు రాజేశం, బాలసాని శ్రవణ్ కుమార్, నాగ సముద్రాల శ్రీనివాస్, బెత్తపు లక్ష్మీరాజం, చిలుక సతీష్, గుండ గంగయ్య, ఉప్పు రమేష్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం కప్ క్రీడా పోటీలలో విస్డం హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య, రాయికల్**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా రాయికల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ రాయికల్ అర్బన్ లెవెల్ క్రీడలలో విస్డం హైస్కూల్ రాయికల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఉమెన్ కబడ్డీ లో ప్రథమ బహుమతి అండర్ 18 వాలీబాల్ లో ప్రథమ బహుమతి,మెన్ ఓపెన్ కబడ్డీ లో ద్వితీయ బహుమతి,ట్రయతలాన్ లో అండర్ 14 గర్ల్స్ విభాగం లో దొంగ రేష్మ, చిదుమల్ల శాన్విక ప్రథమ, ద్వితీయ బహుమతులు, బాలుర విభాగం లో వట్టిమల్ల విశాల్ ద్వితీయ బహుమతి, 200 మీ పరుగులో మరియు డిస్కస్ త్రో జూనియర్ గర్ల్స్ లో పాలడుగు శ్రేష్ఠ ద్వితీయ బహుమతులు,జూనియర్ షాట్ పుట్,డిస్కస్ లో ప్రథమ ద్వితీయ స్థానాలు,800 మీ పరుగు జూనియర్ బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి,సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.విజేతలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో క్రీడాకారులకు మున్సిపల్ ఛైర్మెన్ మోర హన్మండ్లు, వైస్ చైర్పర్సన్ గండ్ర రమాదేవి, వార్డ్ కౌన్సిలర్ మ్యాకల రమేష్ అనురాధ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,మండల విద్యాధికారి రాఘవులు బహుమతులు ప్రధానం చేసారు.జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను విస్డం స్కూల్ ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి,పిఈటీ లు రవిష్ రెడ్డి,పాల్వా జగన్ అభినందించారు.



# పోగొట్టుకున్న 10 తులాల బంగారు ఆభరణాల అప్పగింత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆటో లో ప్రయాణించి ఒక మహిళ తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకొని అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని, బుధవారం నాడు రాత్రి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిందని, గంటల వ్యవధిలోనే అట్టి ఆటోను గుర్తించి ఆభరణాలు బాధితురాలికి గురువారంనాడు అప్పగించామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన మామిడిపల్లి హేమశ్రీ (25) తన భర్త గణేష్ తో కలిసి కరీంనగర్ లోని ఒక పెళ్లి వేడుకకు హాజరైంది. తిరిగి జగిత్యాలకు వెళ్లేందుకు ఫంక్షన్ హాలు నుండి బస్ స్టాండ్ కు ఆటోలో



ప్రయాణించింది. ఆటో దిగి బస్ స్టాండ్ లోకి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి తన బ్యాగును ఆటోలోనే మరిచి దిగిందని గ్రహించి అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తన క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు సంబంధిత ఆటో డ్రైవర్ నుండి బ్యాగును, అందులోని 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అట్టి బంగారు ఆభరణాలను గురువారం నాడు కరీంనగర్ అడిషనల్ డీసీపీ (శాంతిభద్రతలు) ఏ లక్ష్మీనారాయణ చేతులమీదుగా బాధితురాలికి అందజేశారు. బంగారు ఆభరణాలు గుర్తించి పట్టుకునేందుకు కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, అతని సిబ్బంది అయిన క్రైమ్ కానిస్టేబుళ్లు కుమార్, సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం నాడు వారికి రివార్డులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## పట్టభద్రుల ఓటర్ లిస్టులో అనర్హులను తొలగించాలి

**సూర్య జగిత్యాల**



కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ యం ఎల్ సి ఎన్నికలలో ఓటరు లిస్టులో అనర్హులను తొలగించాలని జగిత్యాల ఆర్ డి ఓ కు గురువారం పి ఆర్ టి యూ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా అర్హులైన ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకొని ఉన్నారని పేర్కొన్నారు. ఇందులో అర్హత లేకున్నా కొంతమంది ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు ఫామ్-19 సమర్పించారని వివరించారు. అర్హత లేని ప్రైవేట్ ఉపాధ్యాయుల ఫామ్ - 19 లను క్షుణ్ణంగా పరిశీలించి వారిని ఓటరు లిస్టులో నమోదు చేయకుండా చూడాలని ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా శాఖ పక్షాన ఆర్ డి ఓ కు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

## వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా వైస్ చైర్మన్ గా శ్యామ్

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచ వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా వైస్ ఛైర్మెన్గా హుజురాబాద్ పట్టణానికి చెందిన కోయల్ కార్ శ్యామ్ ను నియమిస్తున్నట్లు వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గురువారం హైదరాబాద్ జాతీయ కార్యాలయ ఆవరణలో ఆయనకు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ వినియోగ దారుడిని మేల్కొలిపే దిశగా పని చేయాలని, ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.

## ఎల్ రమణ కుమారుని జన్మదినం సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదానం

**సూర్య జగిత్యాల**



శాసనమండలి సభ్యులు ఎల్ రమణ కుమారుడు కార్తికేయ జన్మదినం సందర్భంగా గురువారం వాల్మీకి ఆవాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆశ్రయము కల్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో తన వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో తన జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు తన వంతు సహకారం ఉంటుందని కార్తికేయ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్.కార్తికేయకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## డబుల్ బెడ్ రూమ్ అభ్యర్థుల వివరాలు యాప్ లో నమోదు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ ఇంటింటా తిరుగుతూ డబుల్ బెడ్ రూమ్ అభ్యర్థుల వివరాలను యాప్ లో నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రజా పాలన కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వారి నుండి డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో గంగాధర్ స్థానిక పంచాయతీ కార్యదర్శి సర్వ శ్రేష్టతో కలిసి ఇంటింటా తిరుగుతూ దరఖాస్తుదారుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను వీలైనంత తొందరగా ఆన్లైన్లో నమోదు చేయాలని కార్యదర్శి కి సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క వివరాలు ఆన్లైన్లో నమోదు చేయబడునని ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బోరువేల్ కు శంఖు స్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదర్శ యూత్ కు వేరువేరుగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధుల ద్వారా నూతన బోర్లు మంజూరు చేయించి, ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు అనంతరం శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.



## సింఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలో జరుగు తున్న సిఎం కప్ విజేతలకు గురువారం మండల అధికారులు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. బాలికల విభాగంలో విజేతలుగా ఖో ఖో, కబడ్డీ లో మొదటి స్థానంలో భూషణ్ రావు పేట, రెండవ బహుమతి గంభీర్ పూర్, బాలుర విభాగంలో ఖో ఖో మొదటి, రెండవ స్థానాల్లో అంబారీ పేట, కబడ్డీలో మొదటి, రెండవ పెగ్గర్ల, చింతకుంట, వాలీబాల్ మొదటి, రెండవ స్థానాల్లో ఊటుపల్లి, అంబారీ పేట స్థానాల్లో గెలుపొందారు. గెలుపొందిన క్రీడాకారులకు ఎంపిడిఓ శంకర్, ఎం పి వో లోకిని శ్రీనివాస్ లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఎం పి వో రాజశేఖర్, రవీందర్, ధరం దీప్, పులికంత శశిధర్, నవీన్, రాజు, రాజేష్, రవి, సరిత, మల్లేష్, రాజేష్, అజయ్, నవీన్ తదితరులు ఉన్నారు.

## కస్తూరిబా గాంధీ గురుకులంలో హెల్త్ క్యాంప్

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకులంలో గురువారం సారంగాపూర్ మండల వైద్యాధికారి శివకుమారి ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. గురుకులంలోని విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతు ఉడగా జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ విద్యార్థులకు రక్త హీనత, హెచ్ బీ వైద్య పరీక్షలు నిర్వహించారు. 7 గురు విద్యార్థులకు రక్తహీనత తో బాధపడుతుండగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ శ్రీనివాస్, సారంగాపూర్ మండల వైద్యాధికారిని డాక్టర్ రాధా, సిహెచ్ఓ కుద్దూస్, ధర్మపురి ఆర్ బి ఎస్ కే సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ మోహన్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, గురుకుల ఉపాధ్యాయ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు**

**సూర్య -కోరుట్ల**



విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన సీఎం కప్ ముగింపు వేడుకలకు హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి మన రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలని కోరారు. కోరుట్ల పట్టణం తో పాటుమండలంనుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని కబడ్డీ, వాలీబాల్, కోకో , అథ్లెటిక్స్ లో వారి సత్తా చాటారు. గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మండల విద్యాధికారి గంగుల నరేష్,అన్నం అనిల్, కౌన్సిలర్లు తిరుమల గంగాధర్, జిందం లక్ష్మీనారాయణ ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, విజయ్ కుమార్, మహిపాల్, గీత,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రేపటి నుండి హాస్టల్ లలో కొత్త మెనూ అమలు

**సూర్య జగిత్యాల**




ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూ అమలు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో గురువారం ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వసతి గృహ సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాల్స్, కేజీబివి స్పెషల్ ఆఫీసర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం ఏకరీతి ఆహార కొత్త మెనూ ప్రారంభోత్సవం సందర్భంగా ఉదయం 12 గంటల వరకు వి ఐ పి ల తనిఖీలు ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వి ఐ పి ల సందేశం ఉంటుందని వివరించారు. అన్నంలో పురుగులు లేకుండా చూడాలని, కుళ్ళిన కూరగాయలు వాడరాదన్నారు. బియ్యం, కూరలను సరిఅయిన పద్ధతిలో ఉడికించాలని, వంట చేయుటకు ముందు, వంట తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఏకరీతి ఆహార కొత్త మెనూ పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సునీత, మైనారిటీ సంక్షేమ అధికారి ఆర్ ఎస్ చిత్రు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- అను మల్ల చంద్రమౌళి కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్**

**సూర్య కొత్తపల్లి**

టీవీ9 జర్నలిస్టు పై మోహన్ బాబు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కొత్త పల్లి మాజీ సర్పంచ్ , సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. విచక్షణ కోల్పోయి టీవీ 9 జర్నలిస్టు రంజిత్ పై దాడి చేయడం హేయ మైన చర్యని , ఆయనపై తక్షణమే తెలంగాణ రాష్ట్ర డిజిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సినీ నటుడు మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి ఎంతో గాను సేవలు చేస్తున్నారని వారిపై ఇలా దాడులు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# మన సంస్థను మన కుటుంబాన్ని కాపాడేదే రక్షణ

**- ఉద్యోగ నిర్వహణలో మొదటి ప్రాధాన్యతనివ్వండి -ఎక్స్ ప్లోరేషన్ జీఎం & క్వాలిటి రీజియన్ జీఎం దెబ్బూలాల్. బైద్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మన సంస్థను,మన కుటుంబాన్ని కాపాడేదే రక్షణేనని ఎక్స్ ప్లోరేషన్ జీఎం& క్వాలిటి రీజియన్ జీఎం దెబ్బూలాల్.బైద్య అన్నారు. సింగరేణి 55వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా రామగుండం ఓసీపీ-1 లో తనిఖీ నిర్వహించిన ఎక్స్ ప్లోరేషన్ &జీఎం క్వాలిటి రీజియన్ దెబ్బూలాల్.బైద్య బృందం పర్యటించింది. ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి. రాజశేఖర్ సాదరంగా ఆహ్వానించి సైట్ ఆఫీస్ వేదిక వద్దకు తీసుకెళ్లారు. సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాస రావు ఉద్యోగులందరితో భద్రతా ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం బైద్య మాట్లాడుతూ సింగరేణి లో రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. సింగరేణి లో భద్రత చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఉద్యోగులందరూ తప్పకుండా భద్రతా ప్రమాణాలను పాటించాలని హితవు పలికారు. 5-స్టార్ రేటింగ్ సాధించడం సులువు కాదని, ఈ గని సాధించిన ఘనత కు ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులందరూ తప్పకుండా భద్రతా పాటిస్తూ ఉత్పత్తి



సాధించాలని, భద్రతా పరికరాలను తప్పకుండా ఉపయోగించాలని గత సంవత్సరం మాదిరిగానే ఈ సారి ఈ గనిని బహుమతులలో మొదటి స్థానంలో నిలిపేలా ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు,యూనియన్ ప్రతినిధులందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు మాట్లాడుతూ%ఆ% ఈ ప్రాజెక్ట్ ఒక మంచి క్రమశిక్షణ కలిగిన గని అని అన్నారు. అందుకే ఈ గని ఎన్నో బహుమతులను తన పేరు పై నమోదు చేసుకుంటుందని అన్నారు. ఇటీవల 5-స్టార్ రేటింగ్ సాధించి సింగరేణి లోనే రెండవ గనిగా చరిత్రలో నిలిచినందులకు ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఓసి ఉద్యోగులందరూ రక్షణ తప్పకుండా పాటించి ఈ సారి మొదటి బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రెడ్మేన్ టెస్ట్ లో ఉత్తీర్ణత పొందిన వారికి బహుమతులను అందజేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గని ని వీక్షించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ జంగేటి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ ఎంఆర్సి రెడ్డి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ కోటా రవీందర్ రెడ్డి, భద్రతా తనిఖీ సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీర్రన్న, ఎల్. దయాకర్, ఎం. ప్రసాద్, పి. ఆదినారాయణ,ఎం. మురళి కృష్ణ, ఎం. ప్రభాకర్ రెడ్డి,జి. సమ్మయ్య, ఆర్. రాజేందర్, గని మేనేజర్ ఉదయ్ హరిజన్, పిఈ ఉదయ్ హరిజన్, డిజిఎం సిహెచ్పి కాశీ విశ్వేశ్వర రావు, భద్రత అధికారి పి శ్రీనివాస రావు, ఐఎన్టియూసి యూనియన్ ప్రతినిధులు గడ్డం తిరుపతి, వెంకటస్వామి, ఏఐటియూసి నుండి చల్లా శేఖర్, డివైపిఎం వడ్లకొండ.సునిల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, పిట్ భద్రతా కమిటీ సభ్యులు, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషి... సత్ఫలితాలనిస్తుంది

**-నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి -ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ 02 :**

నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల్లో భాగంగా రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం తో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అనాన్నరు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్)




లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్.సీ. రెడ్డి, ఎల్లంకి.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టి.వెంకటరమణ, ఎస్వోటు జిఎం గుంజపడుగు.రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పోకూరి.శ్రీనివాసులు, ఐఈడీ డీజీఎం కాలేపు. చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరీలు ఆర్.మనోహర్, ఎ.ఎల్లయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలో ఆత్మస్థైర్యాన్ని మనమే పెంచాలి

**- జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్జీ-2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం 8వ కాలనీ సీ.ఈ.ఆర్ క్లబ్ నందు దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన చైతన్య విటిసి షెల్టర్ లోని 80 మంది దివ్యాంగులు వారి యొక్క ఆటపాటలతో అందరిని అలరింపజేశారు. ఇలాంటి క్రీడలు ఏర్పాటు చేయడం వల్ల దివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహాన్ని నింపడానికి వారిలో ఆత్మస్తైర్యం పెరుగుతుందని, వారిని అన్ని రకాల అంశాలలో మెళకువలు నేర్పి వారిలో దాగి ఉన్న గ్రహణ శక్తి ని ప్రోత్సహించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య గారు అన్నారు. అన్నీ అవయవాలు సరిగా పని చేసే వారి కంటే దివ్యాంగులు వారిలో ఉన్న లోపాన్ని తెలువకున్న ఎంతో సంతోషంగా జీవిస్తారని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వేణు గోపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మనో చైతన్య కృష్ణ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పోశం దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాడు దోచుకుని.... నేడు సేవా అనే వారిని పట్టభద్రులు గుర్తించాలి

**సూర్య, హుజురాబాద్**



నాడు విద్య పేరుతో దోచుకొని.... నేడు సేవా... ముసుగులో వస్తున్న దోపిడీ దారులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భంగపాటు తప్పదని ముస్లిం మైనారిటీ నాయకుడు మురాద్ హుస్సేన్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ కొంత మంది పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటి వరకు విద్యార్థులను అధిక ఫీజుల కోసం వేధించి, ఇప్పుడు సేవ అంటూ ముందుకు వస్తున్నారని అన్నారు. ఎప్పుడు లేని విధంగా ఈరోజు సేవ గుర్తుకు వచ్చినట్టు హడావుడి చేస్తూ పట్టభద్రు లను బుట్టలో వేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్న అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పడానికి పట్టభద్ర ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వారి విద్యాసం స్థల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ కూడా ఎత్తని వారు ఎమ్మెల్సీ గా ఎన్నికై నిరుద్యోగుల పట్ల ఏ రకంగా పోరాటం చేస్తారని ప్రశ్నించారు. అసాధ్యం కానీ హామీలు ఇచ్చి పట్టభద్రులను మభ్యపెడుతు న్నారని, దీనిని పట్టభద్రులు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. వారి విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండి అక్రమంగా వేలాది రూపాయలు అడ్మిషన్ ఫీజులుగా వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడి చేస్తూ ఈరోజు వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సేవ చేస్తున్నానని, సేవ కోసం వస్తున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి

**- సీఎం కప్ ముగింపు ఉత్సవాలలో కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్**

**సూర్య కరీంనగర్ రూరల్**



కరీంనగర్ గ్రామీణ మండలం సీఎం కప్ క్రీడా పోటీలు గత మూడు రోజులుగా మండలంలోని జెడ్పిహెచ్ఎస్ నాగనూరులో నిర్వహించారు .ఈ క్రీడా పోటీల ముగింపు సందర్భంగా నగునూరు జడ్పీహెచ్ఎస్ లో కరీంనగర్ రూరల్ మండలం ఎంపీడీవో ఏ సంజీవరావు అధ్యక్షతన ముగింపు ఉత్సవాలు జరిగాయి .ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాల అని గ్రామస్థాయిలో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంజీవరావు ,ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు, నగునూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మండల కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 15న హుజురాబాద్ లో మాదిగ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం

**సూర్య, హుజురాబాద్**



మాదిగ కులస్తులంతా ఏకం కావాలని, మన హక్కుల కోసం పోరాడడానికి ఎకోన్ముఖులు చేయడానికి ఈనెల 15న హుజురాబాద్ లో మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనకై మాదిగలను ఏకతాటికి తీసుకురావడానికి వివిధ రాజకీయ పార్టీలలో, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజా సంఘాల లో, కుల సంఘాలలో పనిచేస్తున్న మాదిగలంతా ఏకం చేయడంలో భాగంగా ఈనెల 15న స్థానిక మధువని గార్డెన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్ మాట్లాడుతూ పోరాటాలతోనే మాదిగ జాతి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, ప్రజా సంఘల నాయకులు వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట జడ్పీహెచ్ఎస్ లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

**సూర్య, ఇల్లందకుంట**



జాన్యా ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేశామని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే. జయప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జాన్యా ఫౌండేషన్ వారు "అనుభవముతో నేర్చుకొనుట" అనే నినాదంతో ముందుకు తీసుకపోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల చేత ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలలో వంటగదిని ఏర్పాటు చేసి వివిధ కూరగాయ విత్తనాలను నాటించడం జరిగిందన్నారు. పం%న%డించిన కూరగాయలతో విద్యార్థులకు పౌష్టిక విలువలు కలిగినటువంటి ఆహారాన్ని అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. శంకర్, కే. సత్యనారాయణ, రాధికారానీ, సిహెచ్. కౌసల్య , డి. ఉమాదేవి, ఏ. మనోహర్ రెడ్డి, ఎం. సుధాకర్, జి. అన్నపూర్ణ, సిహెచ్. రామకృష్ణ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్‌బాల్ కు ఎంపికైన వెల్ది విద్యార్థులు

**సూర్య - మానకొండూర్**



నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్లో జరిగిన 68వ స్టేట్ లెవెల్ టోర్నమెంట్లో కరీంనగర్ జిల్లా జట్టు నాలుగో స్థానం సాధించింది అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన వెల్ది పాఠశాల విద్యార్థులు కే.సాయి చరణ్,జె.హాసిని 68వ జాతీయ స్థాయి బేస్ బాల్ అండర్ 17 పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి యూనిస్ పాషా తెలియజేశారు.విద్యార్థులు డిసెంబర్ 17 నుండి 21 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు చెప్పారు. వీరి ఎంపిక పట్ల జిల్లా విద్యాధికారి సిహెచ్.వి జనార్దన్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్,జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అల్లర్ల నిరోధక వాహనం వజ్ర

## - నూతన సాయుధ ఏఆర్ కానిస్టేబుళ్లకు అవగాహన
## - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**




అల్లరి మూకలు చేసే దాడులను నియంత్రించ డానికి యాంటీ రైట్ కంట్రోల్ వెహికల్ (ఆర్‌సివి) వజ్ర అని, అల్లర్లు జరిగే సమయంలో పోలీసులకు ఇది వజ్రాయుధంలా ఉపయోగపడు తుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం నూతన సాయుధ దళ (ఏఆర్) కానిస్టేబుళ్ళకు ఇక్కడి కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో వజ్ర వాహనం గురించి అవగాహన కల్పించారు. అల్లర్లు జరిగే సమయంలో స్మోక్, స్టన్ గ్రైనేడ్ (భారీ శబ్దం తో కూడిన) సెల్స్ ఏ విధంగా ఫైర్ చేయాలో స్వయంగా ఫైర్ చేసి సీపీ చూపిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వజ్ర వాహనం ప్రధానంగా తీవ్రమైన అల్లర్లు చోటుచేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని వివరించారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఒకేసారి ఈ వజ్రా వాహనం ద్వారా ఏడు సెల్స్ ఉపయోగించి ఫైర్ చేసి పరిస్థితిని చక్క దిద్దడం జరుగుతుందని చెప్పారు. టియర్ గ్యాస్ షెల్ లాబ్ చేయడానికి మల్టీ-ట్యూబ్ షెల్ లాంచర్లు, కమ్యూనికేషన్ కోసం పిఎ సిస్టమ్‌తో కూడిన ఎమర్జెన్సీ లైట్ బార్, గ్లాసులపై వైర్ మెష్ రక్షణతో పాటు 12 సాయుధ పోలీసు సిబ్బంది తో కమాండర్‌ను తీసుకెళ్లే సామర్థ్యం వంటి ఫీచర్లతో ఆర్‌సివి అమర్చబడి ఉంటుం దని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిష నరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**సూర్య మెట్‌పల్లి**




యూనియన్ బ్యాంక్ ఖాతా దారు వడ్లకొండ మనోజ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంజూరైన ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చెక్కును మనోజ్ కుటుంబ సభ్యులకు బ్యాంక్ అధికారులు అందజేశారు. గురువారం పట్టణంలోని బ్యాంక్ లో బ్యాంక్ మేనేజర్ ఆసీస్ ధనరాజ్ దోక్ మనోజ్ నామిని అయిన భార్య దీప కు 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ. బ్యాంకు ఖాతాదారులు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద 436 రూపాయలు ప్రతి సంవత్సరం చెల్లిస్తే ఏదైనా ప్రమాదం జరిగినా, అనారోగ్యంతో ఖాతాదా రుడు మరణించిన ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఈ పాలసీని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఎల్ కౌన్సిలర్ నిగ తదితరులు ఉన్నారు.

## ఘనంగా భారతీయ భాషా దివాస్

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో భారతీయల భాష దివాస్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని భాషలకు మూల భాష సంస్కృతం అని, భాషలు నేర్చుకోవడం చాలా సులభం అని, కానీ ప్రస్తుతం ఇంగ్లీష్ తప్పని సరిగా నేర్చుకోవాలని, దేశంలో అధికారికంగా 22 భాషలు ఉన్నపటికీ 120 పైగా భాషలు, 1500 పైగా మండలికాలు కలవని అన్నారు. హెచ్ఎం తిరుమల మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగి భారతదేశం ఐక్యంగా నేటికి నిలబడిందని తెలిపారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ వస్త్రధారణతో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆసియా, స్వామి రావు, అర్చన, అవస్తి శ్రీనివాస్, రోజా రాణి, ఈశ్వర్ రెడ్డి, మాధవి లత, మారుతి ప్రసాద్, శ్రీలత, శ్రావణి, మ్యాక రాములు, జమున రాణి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గ్రామ బూత్ స్థాయి అధ్యక్షుల నియామకం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి పర్యవేక్షణలో బూత్ స్థాయి అధ్యక్షుల నియామకం జరిగిందన్నారు. 239 బూత్ నుండి ఉప్పుల శ్రీని వాస్ రెడ్డి, 240 నుండి బండి సాంబరాజును ఆయా బూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సాంబరాజులు మాట్లాడుతూ సంస్థగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ రంగు భాస్కరాచారి, కొత్త శ్రీనివాస్, మట్ట పవన్ రెడ్డి,,మట్ట బాల్ రెడ్డి, బండిరాజు, రామాంచ సంపత్, దురిశెట్టి ఓంకార్, కిరణ్, మల్లయ్య, సతీష్, రాజమహేందర్, రంజిత్, సంపత్,,సదానందం, శంకర్, ప్రదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు బోయినపల్లి వైద్యాధికారి కార్తీక్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పం పిణీ చేశారు. అనంతరం వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకో వాలని తెలిపారు. చలికాలంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

## జిడికె -5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె -5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో మల్టీ డిపార్ట్ మెంటల్ సమా వేశం రామగుండం ఏరియా-1 ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్ ఆధ్వర్యంలో జరిగింది. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్య తను పెంచడమే లక్ష్యంగా సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ లో ప్రతీ ఉద్యోగి పాత్రను ఎస్ఓటు జిఎం వివరించారు. మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే భావన ప్రతి ఉద్యోగి రావాలని కోరారు. ఈ సందర్భం గా మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గూర్చి వివ రించారు. బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, ఓవర్ బర్డెన్, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు ఏ విధంగా ప్రణాళికలు చేసుకోవాలి అనే అంశాలను కమిటీ సభ్యులు ఉద్యోగులకు వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ఐఈడి ఏజియం ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, ఎస్ఓఎం అనిల్ గబాలే, అధికారుల సంఘం ప్రతినిధి పోనగోటి శ్రీనివాస్, ఎస్.ఇ రాజన్న, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రభుదాస్, సంక్షేమాదికారి ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన జ్యోతి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మర్తనపేట గ్రామంలో ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకంలో భాగంగా కెడిసిసి బ్యాంక్ ఇన్సూరెన్స్ చెక్కును గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ రఘునాథ్ శర్మ మాట్లాడుతూ మర్తనపేట గ్రామానికి చెందిన కస్ప భాను బ్యాంక్ ఖాతా కలిగి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా, మృతుడి భార్య కస్ప బాలవ్వకు 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్ ను అందించిన ట్లు పేర్కొన్నారు. ప్రతి ఖాతాదారులు బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ సిబ్బంది నాగరాజు,రాజు,కొలనూర్ ప్యాక్స్ సీఈవో గాజుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని సూరయ్య పల్లి గ్రామంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రభుత్వ వ్యక్తిగత సహాయకులు(పి ఏ) ఆకుల చంద్రశేఖర్-మౌనిక వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో బుధవారం ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామిని రాష్ట్ర ప్రజలందరు, ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో, సుఖసంతోషాలతో అందరు బాగుండాలని ఆ భగవంతుని కోరారు.

## విశ్వబ్రాహ్మణ ఐక్య వేదిక ఆద్వర్యంలో సుజిత్ రావు కు ఘన సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి పట్టణంకు చెందిన అందె భవిత రాణి మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయ్యేందుకు సహకరించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దీన్ పాషా లను విశ్వబ్రాహ్మణ ఐక్య వేదిక ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఐక్య వేదిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట రాజరాజేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**సూర్య, రాయికల్**



మండలంలోని కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగలయం హుండీ లెక్కింపు లో హుండీ ఆదాయం (2,19,518)రెండు లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు వచ్చింది అని ఆలయ ఈవో విక్రం తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రాజమౌళి ఈవో విక్రమ్ గౌడ్, అర్చకులు రాజేశ్వర శర్మ, చైర్మన్ దానవేణి రాము యాదవ్, తాజా మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం, కమిటీ సభ్యులు కాటిపెల్లి రాజశేఖర్,గణవేణి అశోక్,మాదాసు మహేష్, బోదాసు రాజరెడ్డి,పల్లపు వెంకటి,సత్తయ్య, ఏనుగు నాగిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిసిల వాటా పెంచాకే ఎన్నికలు నిర్వహించాలి

## - బిసి ఆజాది యూత్ ఫెడరేషన్

సూర్య, హుజురాబాద్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ జనాభాలో సగ భాగమైన బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని, బిసిల హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గతంలో 10 రోజుల ఆమరణ దీక్ష చేసిన తర్వాత కుల గణన చేపట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం స్థానిక



సంస్థల్లో 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు 7600 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఫీజు బకాయిల విడుదల కోసం డిగ్రీ, పిజీ, ఇంటర్ కళాశాలలు రెండు సార్లు స్వచ్ఛందంగా 5-5 రోజులు ప్రకటించాయని, రాష్ట్ర ప్రభుత్వం వారిని నమ్మబలికి ఫీజులు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడం వల్ల బడ్జెట్ విద్యాసంస్థలు మూత పడుతున్నాయని, విద్యాసంస్థల యజమానులు అప్పుల బాధలతో ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. బిసి ల కోటా పెంచాలని కోరుతూ ఈనెల 16న సోమవారం హుజురాబాద్ లో ఒకరోజు నిరహర దీక్షను చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సంధ్యల వెంకన్న, ఇప్పకాయల సాగర్, పెరుమాండ్ల సదానందం గౌడ్, కట్ల రవి ముదిరాజు, కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల నిరసన....

సూర్య-పెద్దపల్లి రూరల్



మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఆటో డ్రైవర్లు, ఓనర్లు ఆటోలు నిలిపివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాము గ్రామం నుండి పెద్దపల్లి వరకు ఆటో పాయింట్ ఏర్పాటు చేసుకొని సుమారు 15 ఆటోలు నిత్యం పెద్దపల్లికి నడుపుతున్నామని, ఆర్టీఏ అధికారులు వచ్చి తన ఆటోను తీసుకెళ్లారని వాపోయారు. ఆర్టిఓ అధికారులు శ్రీనివాస్ ఎక్కడ అని ఇంటికి వచ్చి అడిగి గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద ఉన్న నా వద్దకు వచ్చి ఆటో తీసుకెళ్లారని తెలిపారు. ఎందుకు తీసుకెళ్తున్నారు అని అడగగా ఆటో మీద కంప్లైంట్ వచ్చిందని, 12 వేల రూపాయలు ఫైన్ కట్టిన తర్వాత ఆటోను వదిలేస్తామని, ప్రజావాణిలో ఇప్పటికే మూడుసార్లు ఆటోపై ఫిర్యాదు రావడంతో ఫైన్ వేయడం జరిగిందని అధికారులు అన్నారని తెలిపారు. అదే విధంగా గత కొంతకాలంగా గ్రామానికి చెందిన వ్యక్తి నా వద్దకు వచ్చి ప్రతి నెల ప్రతి ఆటో నుంచి1000 తనకు ఇవ్వాలని డిమాండ్ చేశాడని, మేము ఇవ్వకపోవడంతో పాత ఫోటోలు పెట్టి కంప్లైంట్ చేస్తున్నాడని ఆరోపించారు. గత కొద్ది రోజుల క్రితం వేరే ఆటో పై కూడా కంప్లీట్ చేశాడని అన్నారు. ఆటో నడిస్తే కానీ పొట్ట గడవని మా బతుకులు పై సత్యనారాయణ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, దీనిపై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైకి ఫిర్యాదు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు కోనేటి సదయ్య, గాండ్ల స్వామి అరకుటి రమేష్, మందపెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తడగొండ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షునిగా గుడి రవీందర్ రెడ్డి

సూర్య బోయినపల్లి



బోయినపల్లి మండలం తడగొండ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు ఇట్టి సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులుగా గుడి రవీందర్ రెడ్డి, కార్యదర్శి మిరియాల సాకేత్ రెడ్డి, క్యాషియర్ గా గోదల మనోహర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,మా పై నమ్మకంతో మాకు ఈ పదవి అప్పజెప్పిన రెడ్డి సంఘం సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ సంఘ సంక్షేమానికి ఎల్లప్పుడూ శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ పబ్లికేషన్ పై సమావేశం

- ఎంపీడీఓ శైలజ రాణి

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలంలో 17 గ్రామ పంచాయతీలలో, 170 వార్డులు ఏర్పాటు చేశామని ఎంపీడీఓ బద్రి శైలజా రాణి తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సెంటినరీ కాలనీ లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం పోలింగ్ స్టేషన్ వివరాలతో కూడిన డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. రామగిరి మండలంలో 18,990 పురుష ఓటర్లు,18,970 మహిళ ఓటర్లు, ఇతరులు ఒక్క ఓటర్‌తో కలుపుకుని మొత్తం 37,961 ఓటర్ లు ఉన్నారని ఆమె తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ఏర్పాటు పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్,కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపు,బీఆర్ఎస్ అధ్యక్షుడు కపరబొయిన భాస్కర్, బీజేపీ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో రాస్తా రోకో

సూర్య కోరుట్ల టౌన్




పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద విలేకరిపై సినీ హీరో మోహన్ బాబు దాడిని నిరసిస్తూ కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని,ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు చట్టాలను కఠిన తరం చేయాలాన్నారు. ఈ ధర్నాలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, కాంగ్రెస్ నాయకులు అన్నం అనీల్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల, స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరుపై ఆర్డీవో సమీక్ష

సూర్య వేములవాడ



వేములవాడ అర్బన్ తహసీల్దార్ కార్యాల యంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలతో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ రాజేశ్వర్ గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ఈ నెల 9న ముగి సిందని, ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా పట్టభద్రులు, టీచర్స్ నమోదు చేసుకున్న వారి ఓటరు జాబితా డిసెంబర్ 30న ప్రకటించబడునని ఆర్డీఓ తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు తుది జాబితా జనవరి నెల 6న ప్రకటించడం జరుగునన్నారు. మళ్ళీ జనవరి 6వ తేది తదుపరి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆర్డీఓ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి నిత్యానందరావు, పోలాస నరేందర్, పిన్నింటి హన్మాండ్లు, సిహెచ్ రామస్వామి గౌడ్, టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలి

- ఎరువుల దుకాణాల తనిఖీ

సూర్య, సెంటినరీ కాలనీ



రైతులు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని పాలకుర్తి వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. మండలంలోని కుక్కలగూడూర్ లో శ్రీ ఆంజనేయ ట్రేడర్స్, పుట్నూరు లోని వాసవి ఫెర్టిలైజర్స్ మరియు డీసీఎంఎస్ పుట్నూర్ సొసైటీ రికార్డులు తనిఖీ చేశారు. ఎరువులు,పురుగు మందులు,విత్తన దుకాణాలు తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులో ఉన్న స్టాక్, గోదాములో ఉన్న సరుకులను సక్రమంగా ఉన్నాయా?లేదా? అని పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తన నాణ్యత పై అనుమానాలు ఉన్న వాటిని నమూనాలను సేకరించి, ప్రయోగశాలలకు పంపి పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. ఫలితాల్లో నాణ్యత లేదని తేలితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతిలేని ఎరువులు, విత్తనాలు,పురుగు మందులు అమ్మకూడదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్ముకోవాలన్నారు. అధిక ధరలకు అమ్మకూడదన్నారు. అనుమతిలేని ఎరువులు అమ్మినా, అధిక ధరలకు రైతులకు అంటగట్టిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కొలనూర్ పాఠశాలలో గోరుముద్ద ప్రారంభం

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం కోలనూరు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం గోరుముద్ద కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మెరుగు స్రవంతి సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు గోరుముద్ద కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తన వంతుగా రూ.10 వేల విలువైన సామాగ్రిని అందజేసేందుకు కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ వీరవేని తిరుపతి యాదవ్ హామీ ఇచ్చారు. బడి బాగు కోసం, విద్యార్థుల చదువు కోసం తన వంతు సహాయం అందిస్తానని తిరుపతి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, గోరుముద్ద దాతలు కాదాసు రాములు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సెస్ డైరెక్టర్

సూర్య బోయినపల్లి



హైదరాబాదులో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. మండలనికి సంబంధించిన పలు అంశాలపై మంత్రికి వివరించారు.

## తహసిల్దార్ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

- ఆర్డిఓ, తహసిల్దార్లతో సమీక్ష సమావేశంలో
- జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి



భూ సమస్యలు, ఇతర అన్ని రకాల అంశాలపై తహసిల్దార్ కార్యాలయంలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆర్ డి ఓలు, తహసిల్దారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండల వారీగా భూ సమస్యలు రిజిస్ట్రేషన్లు, ధరణి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే అన్ని రకాల దరఖాస్తులను ఎప్పటికప్పుడు జారీ చేయాలని జాప్యం లేకుండా అన్ని రకాల సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఏవో హన్మంత్ రావ్, అన్ని మండల తసీల్దార్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.